క్లుప్తంగా

పనిభారం నుంచి ఒడిస్సా కార్మికులకు విముక్తి

కేవీపల్లె : పని భారం నుంచి ఒడిస్సా కార్మికులకు విముక్తి కల్పించినట్లు పీలేరు సహాయ కార్మిక అధికారి కె.ఆర్. ఆనందబాబు తెలిపారు. కేవీపల్లె మండలం చింతమాకులపల్లె వద్ద విజయకుమార్‌కు చెందిన ఇటుకల బట్టీలో కొంతకాలంగా ఒడిస్సాకు చెందిన ఎనిమిది కార్మికులు పని చేస్తుండేవారు. అయితే వారికి పని భారం ఎక్కువగా ఉండడం, యజమాని ఇబ్బందులకు గురి చేస్తుండడంతో వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించారు. దీంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, న్యాయమూర్తి కరుణకుమార్ ఆదేశాల మేరకు సోమవారం సహాయ కార్మిక అధికారి ఆనందబాబు తోపాటు పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల ఇబ్బందులు పరిశీలించారు. కార్మికులకు పని నుంచి విముక్తి కల్పించి వారి సొంత ఊళ్లకు పంపించారు.

రూ. 24.65 లక్షల ఎంపీ నిధులు మంజూరు

గుర్రంకొండ : గుర్రంకొండలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు స్పందన కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఎంపీ తన సొంత నిధులు మంజూరు చేశారు. సోమవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఎల్లంపల్లెలో మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ. 5లక్షలు, దద్దాలవారిపల్లెలో బస్‌షెల్టర్‌కు రూ.3 లక్షలు, తరిగొండ ఎస్సీ కాలనీలో మురుగునీటి కాలువల కోసం రూ.3లక్షలు, మహబూబ్ ఖాన్ అనే వికలాంగుడికి మోటర్‌సైకిల్ కోసం రూ. 0.65లక్షలు, చింతలమాకులపల్లెకు సీసీ రోడ్డుకు రూ. 5లక్షలు, రాజువారిపల్లెలో సీసీ రోడ్డుకు రూ. 5లక్షలు, గంగిరెడ్డిగారిపల్లెలో సీసీరోడ్డు కోసం రూ. 3 లక్షలు మంజూరైనట్లు ఆయన పెర్కొన్నారు.

నిరుద్యోగులకు శిక్షణ.. ఉద్యోగ కల్పన

- తరగతి గది నుంచి నేరుగా కార్పొరేట్ కంపెనీకి
- పరిశ్రమల అవసరాలే బోధనాంశాలు
- స్కిల్‌డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు
- మదనపల్లె జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండో విడత శిక్షణ ప్రారంభం



స్కిల్‌హబ్‌లో నిరుద్యోగులకు శిక్షణ



జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల

మదనపల్లె : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చాలా మంది పదో తరగతి, ఇంటర్మీడియెట్, ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లమా, గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ తదితర కోర్సులు పూర్తి చేస్తున్నారు. అయితే నైపుణ్యం లేకపోవడంతో విద్యార్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో విద్యలో నైపుణ్యాలు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు స్కిల్‌హబ్‌లను ఏర్పాటు చేసింది. చదువుతున్న విద్యార్థులకు ఎంప్లాయిబిలిటి స్కిల్ సెంటర్‌ని డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు. తర్వాత జాబ్‌మేళాలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు.

జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్‌హబ్

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న పరిశ్రమల డిమాండ్ మేరకు వివిధ కోర్సులను ఎంపిక చేసి.. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం ముందుకెళుతోంది. శిక్షణ తరగతి గది నుంచి నేరుగా ఉద్యోగంలోకి వెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోంది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్ సెంటర్‌లో తొలిసారిగా 'జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్' కోర్సును ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. మొదటి కోర్సు తుది దశకు చేరుకుంటున్నందున రెండోకోర్సు కింద 'డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్' సోమవారం నుంచి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఇంటర్, ఆపై విద్యార్హత కలిగి ఉన్న నిరుద్యోగులు దీనికి అర్హులు. ఇప్పటికే దీనికి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. కోర్సు నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న అభ్యర్థులు నేరుగా జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్‌హబ్ ప్రతినిధులను సంప్రదించవచ్చు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా నిరుద్యోగులకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతోంది. దానితోపాటు ప్రతినెలా జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. జిల్లాలోని స్కిల్‌హబ్‌ల ద్వారా ఇస్తున్న శిక్షణలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.

- బి.హరికృష్ణ, జిల్లా నైపుణ్యాధికారి, అన్నమయ్య జిల్లా

నైపుణ్యాలతోనే ఉద్యోగం



ప్రస్తుత కాలంలో ఉద్యోగాలు పొందాలంటే విద్యార్హతలతోపాటుగా నైపుణ్యాలు నేర్చుకోవడం తప్పనిసరిగా మారింది. ప్రతి వ్యక్తి నైపుణ్యాలను పెంచుకుని ఉద్యోగం పొందాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం స్కిల్ హబ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం. నిరుద్యోగులు వీటిని ఉపయోగించుకుని ఉపాధి పొందవచ్చు.

- ఈఎంసీ ఆంజనేయులు, ప్రిన్సిపాల్, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల

పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు



స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో ఉపాధి కల్పించేందుకు వారి అవసరాలకు తగిన విధంగా స్కిల్ హబ్ ఆధ్వర్యంలో కోర్సులను రూపొందించి నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. నైపుణ్యాలలో వెనుకబడిన నిరుద్యోగులను గుర్తించి, వారిలో సామర్థ్యం పెంచి ఉపాధి పొందేందుకు ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్‌లను వినియోగించుకోవాలి.

- పి.నవీన్‌కుమార్, స్కిల్‌హబ్ ఇన్‌చార్జి, మదనపల్లె

శేష వాహనంపై వెంకన్న స్వామి ఊరేగింపు



తంబళ్లపల్లె: మండంలోని కోసువారిపల్లెలో వెలసిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శేష, హంస వాహన ఊరేగింపు వేడుక వైభవంగా జరిగింది. భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన పల్లకీలో ఊరేగించారు. భక్తులు స్వామి దర్శించుకొన్నారు. అలయంలో అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, రాఘవేంద్రస్వామి, రమేష్‌బాబులు స్వామికి ప్రత్యేక అలంరకణలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సూపరిండెంట్ మునిచెంగల్రాయులు, భక్తులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి

– కడప ఆర్జేడీ బాబు

వాల్మీకిపురం: మంచి పుస్తకాలను చదివి జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కడప ఆర్జేడీ బాబు అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుస్తకాలను చదవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. డిగ్రీ కోర్సులకు సంబంధించి స్కిల్ డెవలెప్‌మెంట్, లైఫ్ స్కిల్స్ కోర్సులకు సంబంధించిన (సీసీఈ) పుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఏపీ కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ చొరవతో ఈ పుస్తకాలు విద్యార్థులకు అందించడం సంతోషకరమన్నారు.

ఏఓగా సురేష్‌నాయక్

పెద్దమండ్యం: మండల వ్యవసాయశాఖ అధికారిగా సురేష్‌నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని లక్కిరెడ్డిపల్లె ఏఓగా పనిచేస్తూ పెద్దమండ్యంకు డిప్యుటేషన్‌పై వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఓ లక్కిరెడ్డిపల్లెకు వెళ్లినట్లు చెప్పారు.

గ్రీవెన్స్‌సెల్ అర్జీదారులకు కొనసాగిన అన్నదానం

రాయచోటి అర్బన్ : సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అన్నదాన కార్యక్రమం ఏడవ వారం కూడా కొనసాగింది. వైఎస్ఆర్‌సీపీ నేతల ఆర్థిక సౌజన్యంతో అన్నదానం కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోమవారం వైఎస్ఆర్‌సీపీ మైనార్టీ యువనేత మహమ్మద్‌ఖాన్ ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించడంతోపాటు తాను కూడా తిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి న్యాయం కోసం జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసేందుకు వచ్చే అర్జీదారుల ఆకలి తీర్చేందుకే ప్రత్యేకంగా ప్రతి సోమవారం అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ అధ్యక్షుడు ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్,



అర్జీదారులకు స్వయంగా భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

వైస్ చైర్మన్‌లు చిల్లీస్ ఫయాజ్‌బాషా, ఫయాజుర్ రహిమాన్, మాజీ ఎంపీపీ పోలుసుబ్బారెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా నేత చిదంబరరెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు ఆనందరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు కొత్తపల్లె ఇంతియాజ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో జీఆర్‌టీ జ్యువెలర్స్ ప్రారంభం

కడప కార్పొరేషన్ : మదనపల్లెలో సోమవారం జీఆర్‌టీ జ్యువెలర్స్ షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్లు జీఆర్ ఆనంద్, జీఆర్ రాధాక్రిష్ణన్ మాట్లాడుతూ బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి, రత్నాలతో తయారు చేసిన ఆభరణాలను నాణ్యతగా, స్వచ్ఛంగా ఇవ్వడంలో వినియోగదారుల మన్ననలు పొందిన జీఆర్‌టీ జ్యువెలర్స్ మదనపల్లెలో అతిపెద్ద షోరూం ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా బంగారు ఆభరణాల కొనుగోలుపై రూ.50 తగ్గింపు, పాత బంగారం మార్పిడిపై గ్రాముకు అదనంగా రూ.50 ఎక్కువ, వజ్రాలు, అన్‌కట్ డైమండ్ విలువ మీద 10 శాతం తగ్గింపు, వెండి వస్తువుల మీద మేకింగ్ చార్జీల్లో 25 శాతం తగ్గింపు, వెండి ఆభరణాల ఎంఆర్‌పీ మీద 10 శాతం తగ్గింపు ఇస్తున్నామన్నారు. ఈ పథకాలు ఒక



జీఆర్‌టీ జ్యువెలర్స్ షోరూం

నెల రోజులపాటు కొనసాగుతున్నాయన్నారు. వినియోగదారులకు మరింత దగ్గర కావడానికి ప్రత్యేకంగా రూపొందించిన డిజైన్లు, కలెక్షన్లతో స్వచ్ఛత, నైపుణ్యం కలిగిన కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఆధార్ లింక్ పేరుతో రూ.3.05 లక్షలు మాయం

బి.కొత్తకోట : 'మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ కాలేదు.. మేం పంపిన లింక్ ఓపెన్ చేయాలి' అని ఫోన్ చేసి కోరిన అపరిచిత వ్యక్తి ఓ మహిళ బ్యాంకు ఖాతాలోని రూ.3.05 లక్షలు దోచుకొన్న సంఘటన శనివారం జరిగిందని స్థానిక ఎస్ఐ కె.రామమోహన్ సోమవారం మీడియాకు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు.. స్థానిక రంగసముద్రం రోడ్డుకు చెందిన కృషిత ఫోన్ నంబర్‌కు శనివారం ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేశాడు. మీ ఎస్‌బీఐ ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ కాలేదని చెప్పి నమ్మించాడు. మేం పంపిన లింక్‌ను తెరవాలని కోరగా కృషిత ఆ అనుమానాస్పద లింకును క్లిక్ చేసి తెరవగానే.. ఆ అపరిచిత వ్యక్తి ఫోన్ నంబర్‌కు ఓటీపీ వచ్చింది నంబర్ చెప్పమని కోరడంతో.. ఆ నంబర్ చెప్పగానే ఆమె ఖాతాలోని రూ.2.80లక్షలు ఫోన్ చేసిన వ్యక్తి క్రెడిట్ కార్డుకు జమ అయ్యింది. తర్వాత మళ్లీ ఫోన్ చేసి ఆధార్ లింక్ కాలేదని, మళ్లీ లింకు పంపాడు. ఆ లింకును ఓపెన్ చేయగానే ఖాతాలోని మరో రూ.25 వేలు మళ్లించుకొన్నాడు. కొద్దిసేపటికి మోసపోయినట్టు గుర్తించిన కృషిత పోలీసులను ఆశ్రయించింది. తక్షణమే స్పందించి 1930కు కాల్ చేసి ఈ మోసం గురించి చెప్పడంతో రూ.25 వేల నగదును ఫ్రీజ్ చేయించడం జరిగిందని ఎస్ఐ చెప్పారు. దీనిపై ఫిర్యాదు మేరకు ఐటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఖాతాదారులు అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. ఏదైనా అనుమానం ఉంటే బ్యాంకుల అధికారులను సంప్రదించాలని సూచించారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

మదనపల్లె సిటీ: క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రీజనల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధికారి భానుమూర్తి అన్నారు. సోమవారం స్థానిక జీఆర్టీ ఉన్నత పాఠశాలలో 66వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 బాల, బాలికల అంతర్ జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు, ఎంపికలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. డీవైఈఓ క్రిష్ణప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. కార్యక్రమం



మాట్లాడుతున్న భానుమూర్తిరాజు

లో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.వసంత, రామ, వార్డు కౌన్సిలర్ గిరిజా, జిల్లా బాల్‌బాడ్మింటన్ చైర్మన్ రాఘవరెడ్డి, పీడీలు దేవకమ్మ, అన్సర్, జీఆర్‌టీ ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మారాణి, సాయిశేఖర్‌రెడ్డి, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

వాల్మీకిపురం: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మండలంలోని గండబోయనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, జెవివి అధ్యక్షులు ప్రభుచరణ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, మునిరాజ, ఉషారాణి, శేఖర్, శ్రీకాంత్, శ్రీలత, హేమలత, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

పీలేరు రూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం దేశభక్తి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు చంద్రబాబు, సంధ్య, ఎన్‌సీసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకట్రామయ్య, అధ్యాపకులు రజిని, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

స్పందన సమస్యలు సత్వరమే పరిష్కరించండి

మదనపల్లె : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం సబ్ కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందనకు వచ్చే సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్ కలెక్టరేట్‌లో మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆర్డీఓ అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై 43 అర్జీలను ప్రజలు ఆర్డీఓకు అందజేసి తమ సమస్యలను విన్నవించారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

పీలేరు : హాస్టల్‌లోని పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా సహాయ సాంఘిక సంక్షేమ అధికారి జాకీర్‌హుస్సేన్ అన్నారు. సోమవారం స్థానిక ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయంలో హాస్టల్ వార్డెన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్ నందు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. స్టడీ అవర్స్ విధిగా నిర్వహించి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో జయప్రకాష్, వార్డెన్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆత్మార్పణ దినోత్సవం

మదనపల్లె సిటీ: స్థానిక వాసవీ భవన్‌వీధిలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో వాసవీ సుప్రభాత సేవ చేశారు. స్థానిక దేవళంలోని శ్రీ ప్రసన్న వెంటరమణస్వామి ఆలయం నుంచి మహిళలు కలశాలతో గంగను ఊరేగింపుగా ఆలయానికి తెచ్చారు. అమ్మవారికి జలాభిషేకం చేసి కలశపూజ, పంచామృతాభిషేకం చేశారు. కార్యక్రమంలో పూనగంటి ఓంప్రకాష్, దేవతా సతీష్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరు : స్థానిక నెహ్రూ బజార్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ చేపట్టి పూజలు చేశారు. వేద మంత్రాలతో హోమాలు నిర్వహించారు.

రూ. 2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

పెద్దతిప్పసముద్రం : మండల కేంద్రంకు చెందిన పట్నూల్ షావలి కుమారుడు మస్తాన్‌వలి ఇటీవల మండలంలోని టి.సదుం క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల నిధులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించారు. సోమవారం ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, స్థానిక సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ చంద్రశేఖర్, ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, ఉత్తన్న, మహబూబ్‌బాషా, దీపాల వెంకట్రమణ, సాదిక్‌బాషాల ద్వారా చెక్కును పంపిణీ చేశారు.

మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయాలి

మదనపల్లె : వైఎస్సార్ సీపీ లోక్‌సభపక్షనేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో మదనపల్లె బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ మెగాజాబ్ మేళా విజయవంతానికి ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది కృషిచేయాలని జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్ కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మెగా జాబ్‌మేళా విజయవంతంపై సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ... నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి కుటుంబాలకు ఆర్థికభరోసా కల్పించాలనే లక్ష్యంతో ఎంపీ మిథున్‌రెడ్డి మెగాజాబ్‌మేళా నిర్వహిస్తున్నారన్నారు. 60 ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయన్నారు. ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, స్కిల్‌హబ్ ఇన్‌చార్జ్ నవీన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న మెగాజాబ్‌మేళాలో ఎక్కువమంది నిరుద్యోగులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నందున సచివాలయ సిబ్బంది దీనిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు.

మండల అభివృద్ధికి ఎంపీ నిధులు

మండంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ మిథున్‌రెడ్డి తన నిధుల నుంచి రూ.48లక్షలు కేటాయించారని జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల తో మండలాభివృద్ధి పనులకు సంబంధించి మండలపరిషత్, జెడ్పీ నిధులతో పాటుగా తనవంతుగా ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు మంజూరు చేశారన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం

- ఎమ్మెల్యే నవాజ్‌బాషా
- 31వవార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం పట్టణంలోని 31వవార్డులో కౌన్సిలర్ సింధలూ రిరజని ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్‌బాషా, చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి, కౌన్సిలర్ రజని, రవితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలుకరించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాల కోసం జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా వచ్చేవి కావని, నేడు సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటివద్దకే పథకాలు అందించడం జరుగుతోందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సీఎం వైఎస్.జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. ప్రజల్లో వైఎస్సార్ సీపీకి వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్షనాయకులు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్నను మరోసారి సీఎం చేసుకునేందుకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ దండుకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు మేస్త్రీశ్రీనివాసులు, ఎస్వీ.రమణ, ఈశ్వర్‌కుమార్, రామిశెట్టిశివయ్య, కోఆప్షన్ శారదారెడ్డి, వైస్ ఎంపీపీ నందిని తాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు గుండ్లూరురఫీ, బాలగంగాధరరెడ్డి, సదాశివరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

నిమ్మనపల్లె: పేకాట స్థావరాలపై ముమ్మరదాడులు నిర్వహించి 12 మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఫాతిమా తెలిపారు. మండల పరిధిలో జూద నిర్వహణ కేంద్రంపై ఖచ్చితమైన సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి అగ్రహారం పంచాయతీ, చెరువుముందరపల్లె (నల్లగొండ) సమీపంలో సోమవారం సాయంత్రం దాడి చేశామన్నారు. జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.60,550 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. జూదరులపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ చక్రవర్తి, పీసీలు రెడ్డిబాషా, శివ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు వాసవి ఆలంబన పెన్షన్

మదనపల్లె సిటీ: ఆర్యవైశ్య పేద మహిళలకు ప్రతి నెలా వాసవి ఆలంబన పెన్షన్ ఇవ్వనున్నట్లు వాసవీక్లబ్ అధ్యక్షులు బి.నరేంద్రకుమార్ అన్నారు. సోమవారం స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ఆలంబన పథకం కింద 10 మందికి పెన్షన్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని పేదల కోసం సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అశోక్‌కుమార్, కోశాధికారి లక్ష్మీపతి,సభ్యులు అనిల్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

పెద్దమండ్యం: జగనన్న కాలనీలలో పక్కా గృహాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుర్రం రమేష్ అన్నారు. పెద్దమండ్యలో గృహనిర్మాణాల కోసం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మండల కేంద్రంలో ఇసుకను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఎంపీడీఓ శ్రీధర్‌రావు, వైస్ ఎంపీపీ టి. జయచంద్రారెడ్డి, సర్పంచ్‌లు బాషా, విశ్వనాధ, విశ్వనాధరెడ్డి, తిరుపాల్‌నాయక్, ఆర్‌బికే చైర్మన్ చాను పాల్గొన్నారు.



